

రేపటి నుంచి వారపు సంత ప్రారంభం


సమావేశమైన మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం నుంచి వారపు సంత ప్రారంభించనున్నట్లు చైర్మన్ ఙ్ఞానాంబవారి మధురెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కమిటీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో నిర్వహిస్తున్న వారపు సంత కరోనా కారణంగా అప్పట్లో నిలిపివేశామన్నారు. అయితే ప్రస్తుతం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆదేశాలతో శుక్రవారం నుంచి తిరిగి పునఃప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి పరిసర గ్రామాల్లో రైతులతో మాట్లాడామని, ప్రజలు సంతను సద్వినియోగం చేసుకుని రైతులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ లక్కమనేని కృష్ణ, కందాటి రఘు, కేశవరెడ్డి, కళత్తూరు మునిరాజా, రామానాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు పల్గొన్నారు



కనుల పండువగా కల్యాణోత్సవం


వినాయకపురంలో కుభాంభిషేకానికి కలశాల్లో జలాలను తీసుకొస్తున్న వేదపండితులు


శ్రీకావేరిరాజుపురంలో మహాకుభాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

- ముగిసిన కుంభాభిషేకం


పాలసముద్రం : మండలంలోని శ్రీకావేరిరాజుపురం దళితవాడలో వెలసిన రాధా సమేత రుక్మిణీ, శ్రీకృష్ణ ఆలయం, వినాయకపురంలో వెలసిన విఘ్నేశ్వర ఆలయంలో బుధవారం మహాకుంభాభిషేక వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం మహాకుభాభిషేకంలో భాగంగా వేదపండితులు నవగ్రహ హోమం, శాంతి హోమం, నాలుగోకాల యాగశాల పూజలు చేశారు. శ్రీకావేరిరాజుపురం దళితవాడల్లో స్వామి, అమ్మవారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం 7.30 నుంచి 8 గంటల మధ్య వినాయకపురంలో వేదపండితులు వివిధ యాగశాలల్లో ఉంచి కలశాలను ఆలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేసి గుడిపై నుంచి జలాలతో మహాకుంభాభిషేకం చేపట్టారు. శ్రీకావేరిరాజుపురం దళితవాడలో ఉదయం 9 నుంచి 10.30 గంల మధ్య యాగశాల్లో ఉంచిన కలశ నీటితో మహాకుంభాభిషేకం చేపట్టారు. భక్తులు మహాకుంభాభిషేక జలాలు తలపై పడితే మంచిదని భావించి భారీగా విచ్చేయడంతో ఆలయ ఆవరణలు కిటకిటలాడాయి.

శాస్త్రోక్తంగా మహా కుంభాభిషేక పూజలు


కుంభాభిషేక పూజల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: స్థానిక పానగల్‌లోని శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ చల్లేశ్వరస్వామి, ముత్యాలమ్మగుడి వీధిలోని చక్రేశ్వరస్వామి ఆలయాల్లో బుధవారం శాస్త్రోక్తంగా మహా కుంభాభిషేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తొలుత వినాయకపూజ, హోమ పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామినాథన్ గురుకుల్ ఆధ్వర్యంలో వేదపండితులు కలశ స్థాపన అనంతరం ప్రధాన కలశ జలాలను ఆలయ శిఖరంపైకి తీసుకెళ్లి వేదోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పూజార్చన కార్యక్రమలకు హాజరయ్యారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆయన మాట్లాడుతూ, పాలకమండలి ఆధ్వర్యంలో చల్లేశ్వరస్వామి ఆలయానికి రూ.30లక్షలు, చక్రేశ్వరస్వామి ఆలయానికి రూ.20లక్షలు వెచ్చించి జీర్ణోద్ధరణ పనులు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆయా ప్రాంతాలు సస్యశ్యామలం కావాలనే సంకల్పంతో మహాకుంభాభిషేకం చేసినట్లు చెప్పారు.

చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ, తమపాలక మండలి హయాంలో 9 ఆలయాలకు మహాకుంభాభిషేకం నిర్వహించడం పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు జయశ్యామ్, రమాప్రభ, సునీత, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు పాండు, సుబ్బారావు, శ్రీదేవి, శోభ, ఆలయ అధికారులు, పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.


కుంభాభిషేక పూజల్లో రుత్వికులు, ఎమ్మెల్యే తదితరులు








జన్మదిన
శుభాకాంక్షలు
తండ్రికి తగ్గ తనయుడుగా...
చదువుకునే రోజులనుంచి నాయకత్వ
లక్షణాలు అలవర్చుకొని చిన్న వయసులోనే
తన అభిమానులను, మిత్రులను కష్టాలలో
ఆదుకుంటూ... వారి సమస్యలను పరిష్కరిస్తూ...
అనునిత్యం చంద్రగిరి నియోజకవర్గ
ప్రజలకోసం... అందరికీ అందుబాటులో ఉంటూ..
తండ్రి ఆదేశానుసారం నియోజకవర్గంలో
పాదయాత్ర సాగిస్తూ ...
అందరి కష్టాలు తెలుసుకుంటూ...
నేను విన్నాను.. నేను వున్నాను అంటూ
అందరి అభిమానాన్ని చూరగొంటున్న
మా యువ నాయకులు
చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారు
M.S LONDON
[తిరుపతి రూరల్ మండల ఎం.పి.పి.
చంద్రగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్.సీ.పీ. ఎమ్మెల్యే అభ్యర్థి]
రాజకీయాలలో తండ్రికి తగ్గ తనయుడుగా ఎదగాలని,
ఉన్నత శిఖరాలను అధిరోహించాలని
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు
ఎల్లవేళలా వుండాలని కోరుతూ...
మీ...
ముచ్చేలి ధరణికుమార్ రెడ్డి
రియల్ ఎస్టేట్, చిగురువాడ



ముక్కంటికి వెండి బిల్వపత్రాల మాల సమర్పణ

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునికి తిరుపతికి చెందిన శ్రీకాళహస్తి 1వ ప ట్టణ సీఐ అంజూయాదవ్ బుధవారం 108 వెండి బిల్వపత్రాల మాల, అలాగే 6.960 గ్రాముల బంగారు ముక్కుపుడకను ఆలయ అధికారులకు అందజేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం పలికారు. స్వామి అమ్మవా ర్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు విజయసారథి, యుగంధర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

శాస్త్రోక్తంగా రాజసూయ యాగం

శ్రీకాళహస్తి: పట్టణంలో చెన్నై రోడ్డులోని ద్రౌపదీ సమేత ధర్మ రాజుల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం రాజసూయ యాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత ద్రౌపదీ సమేత ధర్మ రాజస్వామికి అభిషేక పూజల అనంతరం యాగపూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామి అమ్మవార్లను చప్పరాలపై ఆశీనులు చేసి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



పురవీధుల్లో ఊరేగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి

పళ్లికొండేశ్వరుని హుండీ ఆదాయం రూ.4.5లక్షలు



సురుటుపల్లెలో హుండీ ఆదాయం లెక్కిస్తున్న ఉద్యోగులు

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటుపల్లె శ్రీ పళ్లికొండేశ్వరాలయంలో హుండీ ఆదాయం .4,50,000 రూపాయలు సమకూరినట్లు ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం దేవదాయ శాఖ తిరుపతి డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఫణిరాజశయన సమక్షంలో 60 రోజులకు సంబంధించి హుండీ ఆదాయం లెక్కించినట్లు చెప్పారు.

ఆలయానికి దాణా వితరణ

పళ్లికొండేశ్వరాలయానికి శ్రీరంగం మిల్క్స్ ప్రోడక్ట్స్ చైర్మన్ దండా శ్రీనివాసన్ 1,30,000 రూపాయల విలువ చేసే మినరల్ మిక్చర్‌ను వితరణ చేశారు. ఆలయ గోకులంలోని పశువులను దృష్టిలో ఉంచు కుని ఆయన ఈ వితరణ చేశారు. ఆలయ చైర్మన్, ఈఓ రామచంద్రా రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యు లు ఆనంద్, మునివేలు తదితరులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో చెట్ల తొలగింపునకు టెండర్

– అడ్డుకుని ధర్నా చేసిన టీడీపీ

రేణిగుంట: మండలంలోని గాజులమండ్యం ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీలోని చెట్ల తొలగింపునకు లిక్విడేషన్ ప్రక్రియలో భాగంగా బుధవారం నుంచి టెండర్ ప్రక్రియ ప్రారంభమైంది. అయితే దీనిని ఆపాలని డిమాండ్ చేస్తూ టీడీపీ నాయకులు ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన చేశారు. వివరాలు.. గాజులమండ్యం ఎస్వీ షుగర్ ఫ్యాక్టరీ గత టీడీపీ హయాంలో మూతపడింది. అప్పటి నుంచి రైతులకు బకాయిలు, సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేదు. అయితే ఫ్యాక్టరీ ఆవరణలోని చెట్లను రూ.32లక్షలకు టెండర్ కోట్ చేశారు. ఫ్యాక్టరీ లిక్విడేటర్ అధికారి రవిబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు.. ఇక్కడి చెట్లను తొలగించి తద్వారా వచ్చే ఆదాయాన్ని బకాయిలను వినియోగిస్తామన్నారు. అయితే టీడీపీ నాయకులు ఇవేవీ పట్టించుకోకుండా ప్రభుత్వంపై నిందారోపణలు చేస్తూ ధర్నా చేశారు. రూరల్, ఏర్పేడు సీఐలు సుబ్బరాయుడు, శ్రీహరి, గాజులమండ్యం ఎస్ఐ ధర్మారెడ్డి అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు.

బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

నారాయణవనం: టీటీడీ అనుబంధ చంపకవల్లీ సమేత పరాశరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బుధవారం త్రిశూల స్నానం, ధ్వజావరోహణంతో పరిసమాప్తమయ్యాయి. ఉదయం అర్చకులు నిత్య కైంకర్యాలు, ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. గంగాళంలోని జలంలో త్రిశూలాన్ని మూడు మునకలు వేయించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం కైంకర్యాలు, నైవేద్య సమర్పణ అనంతరం ధ్వజస్తంభం నుంచి నందీశ్వరుని చిత్రపటమున్న వస్త్రాన్ని అవరోహణం చేయించారు. ఉత్సవాలను నిర్వహించిన అర్చకులకు బహుమానంతో సత్కరించారు. స్థానిక ఆలయాల సూపరింటెండెంట్ ఏకాంబరం, ఆలయ అధికారి నాగరాజు, జమేదార్ రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.



చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు













HAPPY BIRTHDA
జన్మదిన
శుభాకాంక్షలు
చిన్న వయసులోనే
తన అభిమానులను,
మిత్రులను కష్టాలలో ఆదుకుంటూ...
వారి సమస్యలను పరిష్కరిస్తూ...
అనునిత్యం అందరికి
అందుబాటులో ఉంటూ
నిరాడంబరత, ఆప్యాయతలకు
మారుపేరుగా వుంటూ..
అందరి అభిమానాన్ని పొందున్న
శ్రీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారు
రాజకీయాలలో తండ్రికి తగ్గ
తనయుడుగా ఎదగాలని,
ఉన్నత శిఖరాలను
అధిరోహించాలని
కలియుగ శ్రీ వేంకటేశ్వరస్వామి
ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని
మనసారా కోరుతూ...
శ్రీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారు
M.S LONDON
[తిరుపతి రూరల్ మండల ఎం.పి.పి.
చంద్రగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్.సీ.పీ. ఎమ్మెల్యే అభ్యర్థి]
పి.నారాయణరెడ్డి
మంగళం డివిజన్ వై.యస్.ఆర్.సీ.పీ. అధ్యక్షులు
ఎం.పి.టి.సి., (రణధీరపురం పంచాయతీ)
సప్తగిరి కాలనీ పంచాయతీ
బత్తల గోపి
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు
గుండ్రాజు శివశంకరరాజు
వై.యస్.ఆర్.సీ.పీ. నాయకులు
తిరుమల నగర్ పంచాయతీ
గుండ్రాజు లక్ష్మీదేవి
APVKWDC
స్టేట్ డైరెక్టర్



మామిడి కోత పరికరాల పంపిణీ

వెదురుకుప్పం: మండలంలోని ధర్మాచెరువు, గెరిగదొన గ్రామాల్లో మహిళలకు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మామిడి కోత పరికరాలను పంపిణీ చేశారు. బుధవారం గృహవిజ్ఞాన శాస్త్ర విభాగం శాస్త్రవేత్త శ్రీలత రెండు గ్రామాల్లో ఉన్న మామిడి తోటలు కలిగిన మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల్లో ప్రయోగాత్మక ప్రదర్శన క్షేత్రాల ద్వారా చైతన్యం తీసుకువస్తున్నట్లు తెలిపారు.



టీటీడీ ప్రతిష్టను దిగజార్చొద్దు

తిరుపతి కల్చరల్: రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీ ప్రతిష్టను దిగజార్చేలా విమర్శలు చేయడం తగదని భజన కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షుడు పులిమామిడి యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. టీటీడీలోని శ్రీవాణి ట్రస్టులో అవకతవకలు జరిగాయని కొంతమంది పత్రికలు, సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం సరికాదని, ధార్మిక సంస్థ అయిన టీటీడీని స్వప్రయోజనాల కోసం వాడుకోవడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. టీటీడీకి వచ్చే నిధులు, ఖర్చులను పరిశీలించడానికి ప్రతిపక్ష నేత చైర్మన్‌గా ఉన్న పబ్లిక్ అకౌంట్స్ కమిటీ రాజ్యాంగబద్ధంగా పని చేస్తుందని వెల్లడించారు. దాని ద్వారా తప్పొప్పులను సరిచేయాలని, రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీ ప్రతిష్టను భ్రష్టు పట్టించడం సరికాదని హితవుపలికారు. టీటీడీ భక్తితో పాటు ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించడానికి ట్రస్టీలను ఏర్పాటు చేసి స్వతంత్రంగా పనిచేసేలా ఏర్పాట్లు చేయడం విధితమేనని తెలిపారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాలు, ముఖ్యమైన ప్రదేశాల్లో నూతన ఆలయాల నిర్మాణం, పురాతన దేవాలయాల మరమ్మతులు, ధూపదీప నైవేద్యాలకు ఖర్చు చేయడానికి ఏర్పాటు చేసిందే శ్రీవాణి ట్రస్ట్ అని గుర్తించాలని తెలిపారు.

ప్రొఫెసర్లకు ఘన సన్మానం


ప్రొఫెసర్ దంపతులను సత్కరిస్తున్న ఎస్వీయూ వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో బుధవారం పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్లను వీసీ కే.రాజారెడ్డి, రిజిస్ట్రార్ మహమ్మద్ హుస్సేన్ ఘనంగా సత్కరించారు. ఆ వర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ పదీప్‌కుమార్, బోటనీ ప్రొఫెసర్ సావిత్రమ్మ, కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ రామకృష్ణయ్య, ప్రొఫెసర్ వెంకటసుబ్బారెడ్డి, ఏఆర్ఐ విభాగపు ప్రొఫెసర్ సురేంద్రారెడ్డి ఉద్యోగ విరమణ చేశారు. వారిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో డెప్యూటి రిజిస్ట్రార్ చంద్రయ్య, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



తలకోన హుండీ ఆదాయం రూ.07.31 లక్షలు


తలకోన ఆలయంలో హుండీ కానుకలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది, బోర్డు సభ్యులు

భాకరాపేట : తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన హుండీల ద్వారా రూ.7,31,695 ఆదాయం వచ్చినట్టు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఈవో జయకుమార్ తెలిపారు. ఆలయంలో బుధవారం హుండీ కానుకలను లెక్కించినట్టు తెలిపారు. 100 రోజులు వ్యవధిలో హుండీ ద్వారా రూ.7,31,695, అన్నదానం హుండీ ద్వారా రూ.71,394 వచ్చినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాకాల గ్రూపు దేవస్థానం కార్యనిర్వహణాధికారి మునిశేఖర్, పాలక మండలి సభ్యులు మధుసూదనశెట్టి, సహదేవరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.







స్కిల్ హబ్‌లో శిక్షణకు దరఖాస్తులు

పుత్తూరు రూరల్: పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులు రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ శిక్షణకు ఎస్ఎస్సీ ఉత్తీర్ణులు, ఏదైనా డిగ్రీ పొందిన వారు అర్హులని తెలిపారు. సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్ శిక్షణకు ఎస్ఎస్సీ పాస్ లేక ఫెయిల్ అయిన వారు అర్హులని వివరించారు. ఆసక్తిగల వారు తమ పేర్లను http://forms.gle/R68cChqapt6vVFoe9 లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. వివరాలకు 63009 54441 నంబర్‌లో సంప్రదించాలన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్‌తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.



శేష వాహనంపై ద్రౌపదీదేవి దర్శనం


పురవీధుల్లో ఊరేగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి

కార్వేటినగరం: మండలకేంద్రంలో వెలసిన శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు శేషవాహనంపై పురవీధుల్లో ఊరేగారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులను దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నం భాగవతారిణి రెడ్డెమ్మ ద్రౌపదీమాన సంరక్షణ ఘట్టాన్ని భక్తులకు కనులకు కట్టినట్లుగా ఆలపించారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపునకు ఉభయదారులైన క్షత్రియ కులస్తులు సారెను తీసుకొచ్చి సమర్పించారు. దీంతో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామివారిని పట్టువస్త్ర సుగంధ పుష్పాలు, వివిధ రకాల ఆభరణాలతో అర్చకులు కుమారస్వామి ఆచారి ప్రత్యేకంగా అలంకరించారు. శేషవాహనంపై పవలించిన స్వామివార్లను ప్రత్యేక వాహనంపై ప్రతిష్ఠించి నగర వీధుల్లో ప్రత్యేక వాయిద్యాల నడుమ బాణసంచా పేల్చి వైభవంగా ఊరేగించారు. భక్తులు అమ్మవారికి ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పోకల సోమనాథ్, కమిటీ సభ్యులు హరిబాబు, శివప్రకాష్, బాబురెడ్డి, కృష్ణయాదవ్, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

తలుపులు పగులగొట్టి చోరీ

నగరి : మండలంలోని గొల్లకండ్రిగ గ్రామంలో విద్యాసాగర్ అనే వ్యక్తి ఇంట్లో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. సీఐ శ్రీనివాసంతి తెలిపిన వివరాల మేరకు తిరుత్తణి సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఎండోమెంట్ విభాగంలో పనిచేస్తున్న విద్యాసాగర్ మంగళవారం రాత్రి తిరుపతికి కుటుంబంతో సహా వివాహానికి హాజరయ్యారు. బుధవారం ఉదయం వచ్చి చూడగా ఇంటి తలుపులు, బీరువాలు పగులగొట్టి ఉండడం, వస్తువులు, దుస్తులు చిందరవందరగా పడి ఉండడం చూసి చోరీ జరిగినట్లు తెలుసుకున్నారు. పోలీసులకు వారు ఫిర్యాదులో పేర్కొన్న మేరకు 2 గ్రాములు బంగారం, రూ.50 వేలు నగదు, అరకేజీ వెండి చోరీకి గురైంది.





THE TIRUPATI CO-OP BANK LTD., TIRUPATI
BALANCE SHEET AS AT 31st MARCH 2023
Third Schedule (See Sec.29) of B.R.Act, 1949

	As at 31.03.2023	As at 31.03.2022 (Rs. In lakhs)
CAPITAL AND LIABILITIES:		
CAPITAL	1,078.85	1,059.00
RESERVES AND SURPLUS	4,648.61	3,993.39
DEPOSITS	28,401.34	27,889.73
BORROWINGS	-	-
OTHER LIABILITIES AND PROVISIONS	2,666.88	2,520.09
TOTAL	36,795.69	35,462.21
ASSETS:		
CASH AND BALANCES WITH RBI	62.27	78.50
BALANCES WITH BANKS AND MONEY AT CALL AND SHORT NOTICE	5,159.77	5,084.72
INVESTMENTS	8,860.25	8,006.17
ADVANCES	20,968.71	20,833.95
FIXED ASSETS	218.15	207.13
OTHER ASSETS	1,526.53	1,251.73
TOTAL:	36,795.69	35,462.21
CONTINGENT LIABILITIES		
BILLS FOR COLLECTION	4,680.00	4,680.00


PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31st MARCH 2023


S.No.	PARTICULARS	As at 31.03.2023	As at 31.03.2022 (Rs. In lakhs)
1	INCOME		
	INTEREST EARNED	3,613.12	3,191.07
	OTHER INCOME	50.13	53.41
	TOTAL	3,663.25	3,244.47
2	EXPENDITURE		
	INTEREST EXPENDED	1,769.00	1,797.05
	PAYMENT TO AND PROVISION FOR EMPLOYEES	543.92	572.46
	OTHER OPERATING EXPENSES	305.77	254.71
	LOSS ON SALE OF INVESTMENTS		
	TOTAL	2,618.70	2,624.23
3	PROFIT		
	OPERATING PROFIT	1,044.55	620.24
	Provisions for Standard Assets	-	-
	Provision for NPA / Doubtful Assets	550.00	168.67
	PROFIT BEFORE TAX	494.55	451.57
	Provision for Taxation:	-	-
	i.Advance tax Paid	180.00	150.00
	ii.Deferred Tax (Liability reveresed)		
	iii.Tax Paid for Earlier Year	-	-
	iv.TDS paid in investments	-	-
4	NET PROFIT FOR THE YEAR	314.55	301.57
	Profit brought forward from previous year		
5	SURPLUS OF PROFIT	314.55	301.57
	APPROPRIATIONS: (Proposed, subject to approval in AGM)		
	Transfer to Statutory Reserves 25%	78.64	75.39
	Transfer to Co-op. Education Fund	1.50	1.50
	Transfer to Common Good Fund 2%	6.29	6.03
	Transfer to staff Benefit Fund 2%	6.29	6.03
	Transfer to Building Fund 5%	15.73	15.08
	Proposed Dividend @ 16.66% (on share capital)	179.74	197.54
	Transfer to Provision for Income Tax	-	-
	Balance carried over to Balance Sheet	-	-
	Investment Fluxuation Reserve	26.37	-
	Centunary celebration fund	-	-
	TOTAL:	314.55	301.57

Disclouser of Information as per RBI Circular

Sl.No.	Particulars	AFS	H TM	31.03.2022	31.03.2023 (Rs. In lakhs)
1	Capital on Risk Asset Ratio			24.80%	17.67%
2	Movement of CRAR			24.80%	17.67%
3	Investments				
	Central / State Government Securities				
	i)Face Value	550.00	7480.00	8,030.00	8,880.00
	ii) Book Value	550.65	7453.66	8,004.31	8,895.08
	Other Investments				
	i)Face Value			0.20	0.20
	ii)Book Value			0.20	0.20
4	Advances against Real Estate,construction,Business,Housing				
	The Bank has Given advances on security of personal immovable properties. The bank has given composite loans for construction,repairs of properties and business			Nil	Nil
5	Advances against Shares & Debentures			Nil	Nil
6	Advances to Directors, their relatives companies / firms in which they are interested			Nil	Nil
7	Cost of Deposits : Average Cost of Deposits			7.25%	6.23%
8	NPA 's				
	i) Gross NPA			3,761.45	3,045.57
	ii) Net NPA			-	-
	i) Percentage of Gross NPA			18.05%	14.53%
	ii) Percentage of Net NPA			9.39%	3.30%
9	Profitability				
	i)Interest Income as a percentage of Working Funds			9.77%	10.77%
	ii)Non Interst Income as a percentage of Working Funds			0.16%	0.15%
	iii)OperatingProfit as a percentage of Working Funds			1.90%	3.11%
	iv)Returns on Assets			9.77%	10.77%
	v)Business (Deposits + Advances) per employee			438.95	448.80
	vi)Profit per employee			2.72	2.86
10	Provisions made towards NPA's, Depreciation in investments				
	i)NPA's			1,804.63	2,354.63
	ii)Standared Assets			111.60	111.60
11	Movement in Provisions				
	i)NPA's			1,804.63	2,354.63
	ii)Standared Assets			111.60	111.60
12	DICGC Premieum Paid Up to 31/03/2023			38.68	39.54
13	SLR Investments				
	a) Central Government Securities			349.49	349.49
	b) State Government Securities			7,654.85	8,508.04
	c) AP State Co-operative Bank Ltd.,			1,284.99	924.99
	d) Dist.Co-operative Bank Ltd.,			1,251.69	1,220.03
	Non SLR Investments			2.40	2.52
	e) Other Bank Deposits			1,285.52	1,570.30
14	Previous years figures have been regrouped/ rearranged where ever necessary				

Sd/-M.Vijaya Bharathi, B.A., Managing Director	Sd/- K.Jayachandra Reddy Chairman	Sd/- M.Rajagopal Naidu & Co. Chartered Accountants / Auditor


జన్మదిన శుభాకాంక్షలు
మా ఆత్మీయ
సోదరునికి
జన్మదిన
శుభాకాంక్షలు
Nanga Bhanu Kiran Reddy
Managing Director
Cell: 9100449944
శ్రీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారు
M.S LONDON
[తిరుపతి రూరల్ మండల ఎం.పి.పి.
చంద్రగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్.సీ.పి. ఎమ్మెల్యే అభ్యర్థి]



జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారు
M.S LONDON
[తిరుపతి రూరల్ మండల ఎం.పి.పి.
చంద్రగిరి నియోజకవర్గ వై.యస్.ఆర్.సీ.పీ. ఎమ్మెల్యే అభ్యర్థి]
ప్రతి క్షణం చంద్రగిరి నియోజకవర్గం పేదల అభ్యున్నతికి పరితపించే యువ నాయకుడు...
చంద్రగిరి నియోజకవర్గ ప్రజలపై పెద్ద మనసున్న మా ఆత్మీయులు,
నాన్నగారి ఆదేశానుసారం నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తూ...
అందరి కష్టలు వింటున్న యువ నాయకులు, మా శ్రేయోభిలాషి
డా॥ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారికి
మనసారా జన్మదిన శుభాకాంక్షలు
గుర్రంకొండ పురుషోత్తం
తిరుపతి
Sree Yaaga
Projects Pvt Ltd
DIAMOND
PROPERTIES

క్లుప్తంగా

మాతమ్మకు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సారె


సారె తీసుకువస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని చిట్టత్తూరు ఏఏడబ్ల్యూ గ్రామంలో జరుగుతున్న మాతమ్మ తిరునాళ్లలో బుధవారం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అమ్మవారికి సారె సమర్పించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ భానుకుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజేష్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల ప్రదానం


సర్టిఫికెట్లు అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి ఎడ్యుకేషన్ : మలేషియాలోని యూనివర్సిటీ ఆఫ్ మలేసియాలో విద్యనభ్యసించిన ఇద్దరు విద్యార్థినులు పద్మావతి మహిళా వర్సిటీలోని బయోటెక్నాలజీ, హోమ్ సైన్స్ విభాగాల్లో మూడు నెలల ఎంట్రన్షిప్‌ను పూర్తి చేసుకున్నారు. బయోటెక్నాలజీ ప్రొఫెసర్ ఎన్‌జే.సుష్మ ఆధ్వర్యంలో రీతం గణేషన్, హోమ్ సైన్స్ ప్రొఫెసర్ ఎం.అరుణ ఆధ్వర్యంలో కృతిక తమిళ్ సెల్వన్ పరిశోధనలు పూర్తి చేసుకున్నారు. వారికి బుధవారం వీసీ డి.భారతి, రిజిస్ట్రార్ ఎన్.రజనీ సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఇటీవల సీఎం చేతుల మీదుగా ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న ఆ వర్సిటీ బయోటెక్నాలజీ పరిశోధక విద్యార్థిని కుసుమను అభినందించారు.

మృతుడి కుటుంబానికి రూ.10 వేల సాయం


మెకానిక్ స్టార్ బాష కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న అసోసియేషన్ నేతలు

తిరుపతి కల్చరల్: పెద్దకాపు వీధిలో టూ వీలర్ మెకానిక్‌గా పనిచేస్తూ క్యాన్సర్‌తో మృతిచెందిన స్టార్ బాష కుటుంబానికి తిరుపతి టూ వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి బుధవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారు సి.మల్లవరానికి చేరుకుని బాష మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల చెక్కు అందజేశారు. అసోసియేషన్ నేతలు జయలంధర్, ఉపేంద్ర, నరేంద్ర, కుమార్, సురేష్, లక్ష్మణ రావు, రమేష్ పాల్గొన్నారు.

ముగిసిన వారాహి నవరాత్రులు


హోమం చేస్తున్న రమ్యానంద భారతీ

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువుకట్ట సమీపంలో వెలసిన శ్రీశక్తి పీఠంలో జరుగుతున్న వారాహి నవరాత్రి ఉత్సవాలు బుధవారం పూర్ణాహుతితో ముగిశాయి. శ్రీశక్తి పీఠం వ్యవస్థాపకులు, కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాతాజీ రమ్యానంద భారతి ఆధ్వర్యంలో ఆస్థాన పండితులు రమేష్‌శర్మ తదితరులు 108 విశిష్ట ద్రవ్యాలతో వారాహి మంత్ర హోమ మహా పూర్ణాహుతి నిర్వహించారు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యా సామగ్రి వితరణ


విద్యాసామగ్రి అందజేస్తున్న పోలీసు కానిస్టేబుల్ శోభనాద్రి

రామచంద్రాపురం: మండలంలోని ఎన్ఆర్ కమ్మపల్లి డీడబ్ల్యూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం తిరుపతి రూరల్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శోభనాద్రి తన సొంత నిధులతో విద్యా సామగ్రి అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో పెన్నులు, పుస్తకాలు, పెన్సిళ్లు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం సుగుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపీచౌదరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ఉచిత వైద్యం

- మందుల పంపిణీ సూచనలు..సలహాలు..
- అద్భుతం హెల్త్, వెల్‌నెస్ సెంటర్ సేవలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రజలు


గ్రామంలో పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌ఓ (ఫైల్)

పాకాల : రాష్ట్ర ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్ద పీట వేసింది. వ్యయ ప్రయాలసలకు ఓర్చి మండల కేంద్రాల్లోని పీహెచ్‌సీలకు వెళ్లకుండా స్థానికంగానే సచివాలయం పరిధిలో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటుచేసి ఇంటి వద్దే వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టింది. ప్రతి కేంద్రానికి ఒక సీహెచ్‌ఓ(కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌ని)ని నియమించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే బాధ్యతను అప్పగించింది. మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఉచితంగా మందులు అందజేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో అందిస్తున్న సేవలు

- ప్రసూతి ఆరోగ్య సంరక్షణ చర్యలు
- నవజాత శిశువు ఆరోగ్య సంరక్షణ (బిడ్డ పుట్టినప్పటి నుంచి తీసుకోవలసి జాగ్రత్తలు, వ్యాధి నిరోధక టీకాలు అందించడం)
- సమగ్ర బాల్య, కౌమార ఆరోగ్య సంరక్షణ (టీనేజ్ పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, రక్త హీనతను తగ్గించడం)
- సమగ్ర గర్భ నిరోధక సేవలు (ఇద్దరు, ముగ్గురు పిల్లల కన్నా ఎక్కువ మందిని కనకుండా అవగాహన కల్పించడం)
- అసంక్రమణ వ్యాధులు, స్క్రీనింగ్ చికిత్స (బీపీ, షుగర్, క్యాన్సర్ పేషెంట్లను గుర్తించి చికిత్స అందించడం)
- సంక్రమణ వ్యాధుల నిర్ధారణ (పరస్పరం తాకడం ద్వారా వచ్చే అంటు వ్యాధులను గుర్తించి చికిత్స చేయడం)
- టెలీ మెడిసెన్ సేవలు (ఇంటి దగ్గరే ఉండి ఆన్‌లైన్ ద్వారా వైద్య సేవలు పొందడం)
- ప్రాథమిక కంటి సంరక్షణ (చత్వారం, దూర దృష్టి ఉన్న పేషెంట్లను గుర్తించి పెద్దాస్పత్రికి పంపడం)
- ప్రాథమిక, చెవి, ముక్కు, గొంతు సేవలు (చెవి, ముక్కు, గొంతుకు వచ్చే వ్యాధులను గుర్తించి చికిత్స అందించడం, అవసరమైన వారిని పెద్ద ఆస్పత్రికి తరలించడం)
- ప్రాథమిక దంత ఆరోగ్య సంరక్షణ (పళ్ల సమస్యలకు చికిత్స అందించడం)
- ఎమర్జెన్సీ ప్రమాదకర సేవలకు చికిత్స (ప్రమాదాల్లో గాయపడిన వారికి సీహెచ్‌ఓల ద్వారా అత్యవసర సేవలు అందించడం)
- ప్రాథమిక వృద్ధాప్య ఆరోగ్య సంరక్షణ (అనారోగ్యంతో ఉన్న వృద్ధుల ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం)
- మానసిక ఆరోగ్య వ్యాధుల స్క్రీనింగ్ (ఒంటరిగా నివసిస్తూ మానసికంగా కుంగిపోతున్న వృద్ధులకు మనో ధైర్యం కల్పించడం)

ప్రతి రోజూ ఓపీ సేవలు

మండలంలో పాకాల, దామలచెరువులో రెండు పీహెచ్‌సీలు ఉన్నాయి. పాకాల పీహెచ్‌సీ పరిధిలో 11 మంది, దామలచెరువు పీహెచ్‌సీ పరిధిలో 8 మంది సీహెచ్‌ఓలు పనిచేస్తున్నారు. వీరు ప్రతిరోజూ సెంటర్లలో ఓపీ నిర్వహించి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు ఇస్తారు. ప్రతి శుక్రవారం డ్రై డేను నిర్వహించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తారు. నెలలో 1వ, 3వ శుక్రవారాలు వీహెచ్‌ఎన్‌డీ (విలేజ్ హెల్త్ న్యూట్రీషన్ అండ్ డైట్) కార్యక్రమం ద్వారా సాధారణ ప్రజలు, గర్భిణులకు ఆరోగ్య సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తారు. నెలలో 2వ, 4వ శుక్రవారాలలో వీహెచ్‌ఎస్‌ఎన్‌సీ (విలేజ్ హెల్త్ అండ్ శానిటేషన్ న్యూట్రీషన్ కమిటీ) కార్యక్రమంలో సీహెచ్‌ఓ, సర్పంచ్, విలేజ్ సెక్రటరీ, ఏఎన్ఎం, గ్రామ ప్రజలు మొత్తం కలిపి 12 మంది సభ్యులతో పంచాయతీలోని అన్ని గ్రామాల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, మురుగు ప్రదేశాలను గుర్తించి వాటిని శుభ్రం చేయడం వంటి పనులు చేపడతారు.


పంటపల్లి విలేజ్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్

ఉచితంగా 107 రకాల మందుల పంపిణీ

హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందించడంతో పాటు 107 రకాల మందులను ఉచితంగా సరఫరా చేస్తారు. అలాగే బీపీ, షుగర్, యూరిన్ పరీక్షలతోపాటు హెచ్ఐవీ, హెచ్‌బిఎస్‌ఏజీ, షిఫిలిస్, గర్భనిర్ధారణ, క్లోరిన్, మలేరియా, సాల్ట్, టైఫాయిడ్, ఆర్టీపీసియార్(కోవిడ్ టెస్ట్), డెంగీ, బ్లెడ్ గ్రూపింగ్ తదితర 14 రకాల పరీక్షలు చేసి వ్యాధులను నిర్ధారించి తగిన మందులు ఇస్తారు. ప్రభుత్వం హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో అత్యవసర మందులను నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్‌తో పాటు టేబుల్, కుర్చీ, పేషెంట్ సీటింగ్ చైర్, అత్యవసర డెలివరీ చేయడానికి అవసరమయ్యే వైద్య పరికరాలు, ఎత్తు, బరువు చూసుకునే పరికరాలను సరఫరా చేసింది.

హెల్త్ వెల్‌నెస్ సెంటర్ మంచి కార్యక్రమం



రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ని ఏర్పాటు చేసి ప్రజలకు మంచి సేవలు అందిస్తోంది. ప్రమాదంలో గాయపడిన నాకు వారంలో రెండుసార్లు వైద్యం అందజేశారు. ఉచితంగా మందులు ఇచ్చారు. దూరంగా ఉండే ఆస్పత్రికి వెళ్లే అవసరం లేకుండా పోయింది.

- కె.రెడ్డెప్పనాయుడు, చెన్నుగారిపల్లి పంచాయతీ

చాలా సంతోషంగా ఉంది



పేద, మధ్య తరగతి ప్రజలకు దగ్గరలోనే వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా ఉంది. గ్రామాల్లో పర్యటించి అనారోగ్యంతో ఉన్నవారికి వైద్య సేవలు అందించడంతోపాటు మందులు ఇవ్వడం చాలామంచి పద్ధతి. దూరం వెళ్లలేకపోయే వారికి ఇది మంచి అవకాశం.

- గాయత్రి, సీహెచ్‌ఓ, చెన్నుగారిపల్లి పంచాయతీ, పాకాల మండలం

ఈ కార్యక్రమం వరం లాంటిది



నేను గర్భంతో ఉన్న సమయంలో సీహెచ్‌ఓ మా ఇంటికి వచ్చి కావలసిన అన్ని వైద్య సేవలు అందించారు. నిత్యం పర్యవేక్షిస్తూ మందులు ఇచ్చారు. ఇబ్బందులు లేకుండా మంచి ఆరోగ్యకర వాతావరణంలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం చాలా మందికి ఉపయోగకరం.

- జ్యోతి, కొత్తూరు గ్రామం

సేవ చేసే అవకాశం లభించింది



రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటుచేసి సీహెచ్‌ఓలుగా ఉద్యోగ బాధ్యలను అందించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించింది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉంది. సేవలు పొందిన ప్రజలు చూపే అభిమానం జీవితంలో మరిచిపోలేము.

- ఎస్.సుధ, గాదంకి సీహెచ్‌ఓ

ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష


జగనన్న సురక్షపై సమీక్షిస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.హరిత అధికారులను ఆదేశించారు. ఆమె బుధవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జగనన్న సురక్షపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ కార్యక్రమంపై ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. 11 రకాల ప్రభుత్వ సేవలను ఎలాంటి సర్వీసు చార్జీ లేకుండా ఉచితంగానే పొందవచ్చని, సంక్షేమ పథకాలు, రేషన్ కార్డు సమస్యలను, ఇంకా ఇతర ఏవైనా సమస్యలను జగనన్న సురక్ష కార్యక్రమం దృష్టికి తీసుకురావడం వల్ల ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇప్పటికే రూపొందించిన కార్యాచరణ మేరకు ఒకటో తేదీ నుంచి ఆయా క్లస్టర్లలో జగనన్న సురక్షను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, ఆర్ఎఫ్‌వో శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, ఫైర్ ఆఫీసర్ శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉర్దూ విద్యార్థులకు పలు ఉద్యోగావకాశాలు


మాట్లాడుతున్న ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరి

తిరుపతి కల్చరల్: ఉర్దూ చదివే వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు వక్తలు తెలిపారు. అంజుమన్ తరకీ ఉర్దూ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఏఎస్‌టీఎస్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ముస్లిం పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరి, అంజుమన్ తరకీ ఉర్దూ సంస్థ అధ్యక్షుడు షేక్ ఫరీద్ సాహెబ్, పి.అయూబ్‌ఖాన్, కేఎస్.ముర్తూజా, షేక్ రబ్బానీ, అంజద్‌అలీ బేగ్, హసీనా, ఎస్ఎం.షాహీ అమీన్, కళాశాల అధినేత నరేంద్ర ప్రసంగించారు. ప్రస్తుతం ఉర్దూపై పిల్లల్లో మక్కువ తగ్గి భాషపై పట్టు కొరవడంతో వివిధ ఉర్దూ శాఖల్లో ఉద్యోగాలు భర్తీకి నోచుకోవడం లేదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు పలు అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ముస్లిం కుటుంబాల్లో తల్లిదండ్రులు తమ పిల్లల చదువులతో పాటు ఉర్దూ భాషను ద్వితీయ భాషగా తీసుకొని చదివేలా ప్రోత్సహించాలన్నారు. అంజుమన్ తరకీ ఉర్దూ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్ చదివే పిల్లలకు పుస్తకాలు, మెటీరియల్ ఉచితంగా అందజేస్తామని తెలిపారు. పిల్లలు 9849458781లో సంప్రదించాలని తెలిపారు.

అన్నమాచార్యలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థికి పట్టా అందజేస్తున్న అనంతపురం జేఎన్‌టీయూ వీసీ జి.రంగజనార్దన తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్ : కరకంబాడి రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో ముఖ్యఅతిథిగా అనంతపురం జేఎన్‌టీయూ వీసీ జి.రంగజనార్ధన పాల్గొని 2022–23 విద్యా సంవత్సరంలో వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో పట్టభద్రులైన 529 మంది విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.నాదమునిరెడ్డి మాట్లాడుతూ పట్టా అందుకున్న 529 మందిలో 375 మంది డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. క్యాంపస్ సెలక్షన్స్‌లో 350 మందికి పైగా బహుళ జాతి సంస్థల్లో ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. కళాశాల వ్యవస్థాపకులు గంగిరెడ్డి, జేఎన్‌టీయూఏ నామిని బి.ఈశ్వర్‌రెడ్డి, సభ్యులు ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

గంగ జాతరలో మోహిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు


ప్రజలతో కలిసి విందు భోజనం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల : మండలంలోని పదిపుట్లబైలు, పేరసానిపల్లిలో బుధవారం నిర్వహించిన గంగ జాతరలో వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. గంగమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులతో కలిసి విందు భోజనం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు రామ్మూర్తి, గోపి, ఎంపీటీసీ మధు, హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

1 నుంచి మహతిలో ధ్యాన విజయోత్సవాలు

తిరుపతి కల్చరల్: తిరుపతి స్పిరిచ్యువల్ సొసైటీ 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మహతి కళాక్షేత్రంలో జూలై 1, 2వ తేదీల్లో ధ్యాన విజయోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు కంచి రఘురామ్ తెలిపారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. 1994లో సుభాష్ పత్రి నేతృత్వంలో డాక్టర్ సముద్రాల లక్ష్మణయ్య, అప్పటి ఎస్వీ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ నూకల చినసత్యనారాయణ, భీమాస్ హోటల్స్ అధినేత భీమాస్ రఘు ఆధ్వర్యంలో తిరుపతి స్పిరిచ్యువల్ సొసైటీని ఏర్పాటు చేశారని తెలిపారు. నేటికి 30 ఏళ్లు అవుతున్న సందర్భంగా మహతి కళాక్షేత్రంలో ధ్యాన విజయోత్సవాలు చేపడుతున్నట్లు తెలిపారు. తొలిరోజు కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అనుగ్రహ భాషణం ఉంటుందని తెలిపారు. ఇందులో ముఖ్య అతిథులుగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, సినీ రచయిత జేకే.భారవి, అమరరాజ బ్యాటరీస్ సీఈవో సముద్రాల విజయానంద పాల్గొంటారని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు మాస్టర్ల మీట్, 6 నుంచి 7.30 గంటల వరకు ధ్యానం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించే మాస్టర్ల సత్కార సభలో ప్రభుత్వ విప్, తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొంటారని వెల్లడించారు. రాత్రి 7.30 నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే 2వ తేదీ ఉదయం సంగీత ధ్యానం ఉంటుందని తెలిపారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధిపై దృష్టి


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి
- లింక్ రోడ్డు పనుల పరిశీలన

తిరుపతి తుడా : ఇప్పటి వరకు తిరుపతి నగరానికి కనెక్టివిటీ పెంచడం, నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించడం, నగర విస్తరణే లక్ష్యంగా 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను ఏర్పాటుచేశామని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం పద్మావతి మహిళా యూనివర్సిటీ రోడ్డు నుంచి పద్మావతి నగర్ రోడ్డును కలుపుతూ నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు చెప్పారు. 50 డివిజన్‌లలో అంతర్గత రోడ్లను ఆరునెలల్లో పూర్తిచేసేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఆధునిక సౌకర్యాలను కల్పించడంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి రోడ్డూ సౌకర్యవంతంగా ఉండటంతో పాటు యూడీఎస్, డ్రైన్‌లను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ కనీస అవసరాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. మరిన్ని రోడ్ల అభివృద్ధికి ప్రజల నుంచి వినతులు వస్తున్నాయన్నారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఎన్నో రోడ్లను అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం తమకు లభించిందన్నారు. ప్రజలు మెచ్చేలా తిరుపతిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గణేష్, వైఎస్సార్ సీపీ నాయకులు తిమ్మారెడ్డి, డిష్ చంద్ర, కుమార్, అనిల్, కుమార్ రెడ్డి, కేశవ, శేఖర్, షణ్ముగం పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులకు లబ్ధి


రికార్డులు పరిశీలిస్తున్న డీపీఓ రాజశేఖర్‌రెడ్డి

చంద్రగిరి(తిరుపతి రూరల్): జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి కుటుంబానికీ లబ్ధి కలుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి ఆదెం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం చంద్రగిరి మండలం నరసింగాపురం సచివాలయంలో జగనన్న సురక్ష పథకం అమలును తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులకు పథకాలు అందకుండా ఉంటే కారణం తెలుసుకుని వెంటనే మంజూరుచేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్ల గురించి తెలుసుకుని త్వరగా మంజూరుచేయాలని సూచించారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అశ్విని, సర్పంచ్ చెంచురత్నం, డీఎల్‌పీఓ రూపారాణి పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా కురుబ, కురుమ సంఘం నూతన కమిటీ ఎంపిక


ఏపీ కురుబ, కురుమ సంఘం వివిధ విభాగాల నూతన కమిటీల ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ కురుబ, కురుమ సంఘం తిరుపతి జిల్లా, తిరుపతి నగర, యువజన విభాగం నూతన కమిటీలను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నూతన కమిటీలను ప్రకటించారు. తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా ఎం.రెడ్డెప్ప, ప్రధాన కార్యదర్శిగా ఆర్.రమేష్, తిరుపతి యూత్ విభాగం అధ్యక్షుడిగా ఆర్.మల్లి, ప్రధాన కార్యదర్శిగా కె.పురుషోత్తం నియమితులయ్యారు. అలాగే తిరుపతి నగర అధ్యక్షుడిగా బి.హరినాథ్, ఉపాధ్యక్షులుగా రెడ్డెప్ప, డి.పొత్తయ్య, నగర యూత్ కమిటీ అధ్యక్షుడిగా కె.శివరాం, ప్రధాన కార్యదర్శిగా జి.ప్రసాద్ ఎంపికయ్యారు. వారికి నియామక పత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం జబ్బల శ్రీనివాసులు మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన ప్రతినిధులు సంఘం బలోపేతంతో పాటు కురుబ, కురుమ కులాలను ఐక్యం చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తారని తెలిపారు. తిరుపతి నగరంలో కనక దాస సర్కిల్, కనకదాస విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. చంద్రగిరి, శ్రీకాళహస్తి సమీపంలో 3 ఎకరాల భూమిని కనక దాస భవనం, కనకదాస హాస్టల్స్ కోసం కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కురుబ, కురుమ సంఘం తిరుపతి జిల్లా, నగర నూతన కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్య నియమాలు పాటించాలి


గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

చంద్రగిరి(తిరుపతి రూరల్): గర్భిణులు ఆరోగ్య నియమాలు పాటించాలని రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ డాక్టర్ యుగంధర్ తెలిపారు. చంద్రగిరి మండలం మల్లయ్యపల్లిలో బుధవారం గర్భిణులు, బాలింతలు, మహిళలు ఎదుర్కొంటున్న రక్తహీనత సమస్యపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణులు రక్తహీనత బారిన పడకుండా మొదటి నుంచే ఆహారంలో భాగంగా ప్రతిరోజూ ఆకుకూరలు, బెల్లం, రాగులు నువ్వులు, చిక్కీలు తీసుకోవాలని సూచించారు. ప్రతినెలా క్రమం తప్పకుండా డాక్టరుతో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వ్యక్తిగత శుభ్రతను పాటించాలని సూచించారు. పచ్చి కూరగాయలు, పండ్లను శుభ్రంగా కడిగి తినాలన్నారు. చంద్రగిరిలోని రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం పిల్లలు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ టాటాబాయ్, పద్మావతమ్మ, సూపర్‌వైజర్ నారాయణరాజు, తులసీరామ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చంద్రగిరిలో ఏర్పాటు చేసిన బెలూన్లు

తిరుపతి రూరల్: వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలకు నియోజకవర్గంలోని ఆపార్టీ శ్రేణులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు సిద్ధమయ్యారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు పంచాయతీ కన్వీనర్లు, మండల నాయకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఊరూరా కేకులు కట్ చేసి, పేదలకు వస్త్రదానాలు, అన్నదానాలు, రక్తదానం చేసేందుకు నాయకులు సమాయత్తమయ్యారు. వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు చేగు ప్రశాంత్‌గుప్త ఆధ్వర్యంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ముందస్తుగా తుమ్మలగుంటలో ఏర్పాటు చేసిన బెలూన్లు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

నేడు బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు




తిరుపతి కల్చరల్: బక్రీద్ పండుగను గురువారం ఘనంగా జరుపుకునేందుకు ముస్లింలు సిద్ధమయ్యారు. ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. సుమారు 20 వేల మంది ప్రార్థనలు చేసుకునేలా ఏర్పాట్ల కోసం ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సొంత నిధులతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రూ.15 లక్షలు మంజూరు చేయించారు. దీంతో మూడు రోజులుగా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం 8.30 నుంచి 9 వరకు ఈద్గాలో బక్రీద్ శుభాకాంక్షల కోసం అతిథులకు ఆహ్వానం కల్పించనున్నారు. అనంతరం 9 నుంచి 9.30 గంటల వరకు బక్రీద్ ప్రార్థనలు జరుగనున్నాయి. ఈ ఏడాది ఈద్గా మైదానంలో గాలి వీధికి చెందిన రబ్బానీ మస్జీద్ మత పెద్దలు బక్రీద్ నమాజ్ చేపట్టనున్నారు.